# నాగజ్యోతి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

- 20న ర్యాలీ, 24న కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- విపక్షాల విమర్శలు తిప్పి కొట్టాలి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ములుగు రూరల్, నవంబర్18 : బీఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలంతా ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇంచర్లలో వెంకటాపూర్ మండలానికి చెందిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాగజ్యోతి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. నామినేషన్ ర్యాలీ తర్వాత నాగజ్యోతి గెలుపు ఖాయమైందన్నారు. ఇతర పార్టీల నాయకుల విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. నాగజ్యోతి ప్రజల బాధలు తెలిసిన సామాన్యురాలని, ఆమెను గెలిపిస్తే అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్తలంతా ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేసి అధిక మెజార్టీ కోసం కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించే ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. 24న ములుగులో సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి 10 వేల మందికి తగ్గకుండా హాజరు కావాలన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు**

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తేనే తండాలు, గూడాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వివరించారు. ఈ సమావేశంలో వెంకటాపూర్ మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, నాయకులు గై అశోక్, బుర్ర సమ్మయ్య, మల్క రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్న దివ్యాంగుడు లక్ష్మణ్

## బరాబర్ కారు గుర్తుకే ఓటేస్తా..

ఏటూరునాగారం, నవంబర్ 18 : కేసీఆర్ సారు ముఖ్యమంత్రి అయిన ప్పటి నుంచి తనకు బాధ లేకుండా పోయిందని కొండాయి గ్రామానికి చెందిన అంధుడు బచ్చల లక్ష్మణ్ అన్నారు. బీఆర్‌ఎస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నాడు. మండల కేంద్రంలో లక్ష్మణ్ మాట్లాడారు. 'నాకు కేసీఆర్ దివ్యాంగుల పింఛన్ ఇస్తుండు. నాలుగు ఎకరాలకు రైతు బంధు రూ.14వేలు కూడా వస్తుంది. ఇంకా ఇంత కంటే మంచి ప్రభుత్వం ఏది ఉంది. అందుకే ప్రచారం చేస్తున్నా. కేసీఆర్ వచ్చిన కాన్నుంచి 24 గంటలు కరెంటు వస్తంది. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతది. రైతు బంధు గ్యారంటీ లేదు. నిజమైన పార్టీ బీఆర్‌ఎస్సే' అని తన అభిమానాన్ని చాటుకున్నాడు. తాను బరా బర్ కారు గుర్తుకు ఓటేస్తానని గర్వంగా చెప్పారు. తన తరఫున 130 ఓట్లు కూడా కేసీఆర్‌కు వేయిస్తానని అన్నారు.

# ఓటమి భయంతోనే బీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం

- కేసీఆర్ పథకాలే నాగజ్యోతిని గెలిపిస్తాయి
- ఆర్ అండ్ బి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్

మంగపేట, నవంబర్ 18 : సీతక్క ఓటమి భయంతో బీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం చేస్తుందని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల్లో బడా కాంట్రాక్టులున్న సీతక్కకు, సామాన్యురాలు, ఇల్లు కూడా లేని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మధ్య పోటీ అని అన్నారు. మండలంలోని మల్లూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగజ్యోతి ప్రచారంలో దూసుకుపోవడం, ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ బురద చల్లుతుందని మండిపడ్డారు.

**అభివృద్ధి, సంక్షేమాలే గెలిపిస్తాయి..**

తొమ్మిదిన్నరేళ్లుగా రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మళ్లీ బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశా రు. జిల్లాకు రూ.184 కోట్లతో మెడికల్ కాలేజీ మంజూరు, రూ.65 కోట్లతో 300 పడకల ఆసుపత్రి, లక్షా 30వేల మందితో హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి, అవసరమైన ఉచిత మందుల పంపిణీ, ములుగు జిల్లా ఏర్పాటు, దివంగత జడ్పీ చైర్మన్ జగదీశ్వర్ స్మారకార్థం మల్లంపల్లి మండలం, ఏటూరునాగారంలో రెవెన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. దేశంలోని తెలంగాణను సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిపారని కొనియాడారు.

**కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వనివి ఇక్కడ ఇస్తారా ?**

కాంగ్రెస్ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమం, అభివృద్ధి తెలంగాణలో చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. ఆరు గ్యారెంటీలు అని ప్రజలను మోసం చేయాలని కల్లబొల్లి మాటలు చెబుతుందని ధ్వజమెత్తారు. పేదల కోసం ప్రాణత్యాగం చేసిన బడే ప్రభాకరన్న- నిర్మలక్క బిడ్డ కాబట్టే నాగజ్యోతికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలవడం, కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవింద్ నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మల్లూరు ఆలయ చైర్మన్ ముకుందం, వైస్ చైర్మన్ నరేందర్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశ నాగ రమేశ్, ప్రధాన కార్యదర్శి రాజాయాదవ్, వైకుంఠం, కృష్ణప్రసాద్, తాటి కృష్ణ, కొమరం ధనలక్ష్మి, శేషగిరిరావు, శ్యాంబాబు, రాజేందర్, కే రామ్మూర్తి, లలితమ్మ, లక్ష్మణ్‌రావు, శ్రీధర్, వై శ్రీనివాసరావు, సమ్మయ్య, పూజారి శ్రీను, జబ్బు సమ్మయ్య, కుర్బా న్‌అలీ, సుకుమార్, మోహన్‌రావు, తుక్కాని శ్రీను, ఈశ్వర్, వీరస్వామి, యూనిస్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి శ్రీహరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు శ్రీనివాస్



రామప్పను సందర్శించిన విద్యార్థులు

## రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, నవంబర్ 18 : మండలంలోని రామప్ప దేవాలయం శనివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ ద్వారా ఆసక్తిగా విన్నారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.



పుట్ట మధుకు పూలదండ వేస్తున్న ముస్లిం నాయకులు

## బీఆర్‌ఎస్ పాలనలోనే మైనార్టీలకు మేలు

- బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- కమాన్‌పూర్‌లో ముస్లింల ఆత్మీయ సన్మానం

కమాన్‌పూర్, నవంబర్ 18 : బీఆర్‌ఎస్ పాలనలోనే ముస్లిం మైనార్టీలకు మేలు జరిగిందని బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా వాడుకొని ఎన్నికలు కాగానే వదిలేస్తుందని మండిపడ్డారు. శుక్రవారం రాత్రి కమాన్‌పూర్‌లో ముస్లిం మైనార్టీలకు పుట్ట మధూకర్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడారు. తెలంగాణలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండే హిందూ ముస్లింల మధ్య కాంగ్రెస్, బీజేపీలు చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. ముస్లింలు అప్రమత్తంగా ఉండి ఆ రెండు పార్టీల కుట్రలను తిప్పికొట్టి మంచి చేస్తున్న బీఆర్‌ఎస్‌కు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముస్లింలకు మైనార్టీ బంధు కింద రూ. లక్ష సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఈ సందర్భంగా ముస్లింలు బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు.

# బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం

మల్హర్, నవంబర్ 18 : మండలంలోని అడువాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉప సర్పంచ్ కోట సుమలత, మండల యువ నాయకుడు కోట సంతోష్, గ్రామ నాయకపోడ్ కుల సంఘం నాయకుడు పెద్ద బండెల దేవేందర్, కోట అశోక్, రాజశేఖర్‌తో పాటు 20 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్, ఎలిహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య నాయక్, గ్రామ అధ్యక్షుడు అజ్మీరా శంకర్ నాయక్, నాయకులు తాళ్ల రాజేందర్, తొగరి శ్రీనివాస్, బానోత్ రాజేందర్, అజ్మీరా దేవేందర్, బానోత్ సమ్మయ్య, అజ్మీరా రాజూనాయక్ తదితరులు ఉన్నారు.

**మహదేవపూర్‌లో..**

మహదేవపూర్ : స్థానిక సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రానికి చెందిన సుమారు 20 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి సర్పంచ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు పుట్ట మధు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో చకినాల విజేందర్, అంగజాల శ్రీకాంత్, అంగజాల మహేశ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, వార్డు సభ్యులు సిరంగి రవీందర్, మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, పోతుల వంశీ, కిష్టస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాటారంలో..**

కాటారం : మండలంలోని చింతకాని గ్రామంలో మాజీ సర్పంచ్ మండల లక్మారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో చేరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమృత సంతోష్, వార్డు సభ్యులు రాజమొగిలి, గ్రామ అధ్యక్షుడు బానయ్య, యూత్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్, మాజీ సర్పంచ్ సారయ్య, మండల యూత్ ఉపాధ్యక్షుడు చకినాల రాజయ్య, నాయకులు బాలరాజు, పున్నం, ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



కాటారం : బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మధు



మహదేవపూర్ : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో సర్పంచ్ శ్రీపతిబాపు